తెలుగు డిజిటల్ పత్రిక
T MEDIA
# వేద
(టీ మీడియా అనుబంధం)
అక్షరం ఆయుధం, వార్తే మార్గం

శనివారం 08 ఆగస్టు 2026
శ్రీ శుభకృతి నామ సంవత్సరం
పేజీలు: 6 | వెల: ₹5/-

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

# బరితెగించిన ప్రైవేట్ కాలేజీలు..
# ఫేక్ సర్టిఫికెట్లతో అఫిలియేషన్‌కు యత్నం!




■ తెలంగాణలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ పొందేందుకు కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఏకంగా నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలను సమర్పించినట్టు తేలింది. పత్రికలు, దృశ్య మధ్యమవల్లో వచ్చిన కథనాల ఆధారంగా అలర్ట్ అయిన తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యామండలి ఈ వ్యవహారాన్ని అత్యంత తీవ్రంగా పరిగణించింది.

■ ఈ నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు మూరా గుట్టు తేల్చేందుకు ఇంటర్మీడియట్ బోర్డు ఇప్పటివ్వ అంతర్గత విచారణను వేగవంతం చేసింది. విచారణ పూర్తయిన తర్వాత నియమాలకు విరుద్ధంగా ప్రవర్తించినట్టు తేలితే సదరు కళాశాలలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని బోర్డు హెచ్చరించింది.

■ విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని ఇంటర్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ధృవీకరించిని వార్తలు, పుకార్లను నమ్మొవద్దని సూచించింది. విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమాన్ని కాపాడటంతో పాటు పారదర్శకత, జవాబుదారితనానికి తాము కట్టుబడి ఉన్నామని బోర్డు తెలిపింది.

TELANGANA STATE BOARD OF INTERMEDIATE EDUCATION HYDERABAD

### ఇంటర్ బోర్డు హెచ్చరికలు

- నకిలీ సర్టిఫికెట్లతో అఫిలియేషన్‌కు యత్నించిన వారిపై చర్యలు తప్పవు
- ఫైర్ డిపార్ట్‌మెంట్, ఇతర శాఖలతో పూర్తి సమన్వయం
- విద్యార్థులు పుకార్లను నమ్మవద్దు
- అధికారిక వెబ్‌సైట్ సమాచారం మాత్రమే నమ్మండి

## ఖర్చులేకుండా విదేశాల్లో చదువుకునే అవకాశం



జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని ఇంజినీరింగ్ విద్యార్థులకు విదేశాల్లోని అగ్రశ్రేణి వర్సిటీల్లో ఉన్నత విద్య అభ్యసించేలా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఈ అవకాశం.

### ముఖ్యమెన సూచనలు ఇవే!

- విదేశీ వర్సిటీల్లో ప్రవేశానికి అర్హతలు, పరీక్షలు, ఉపకారవేతనాలపై పూర్తి అవగాహన.
- జీఆర్‌ఈ, ఐఈఎల్‌టీఎస్ పరీక్షల్లో విజయంపై సూచనలు.
- వార్షిక ఆదాయం రూ. 5 లక్షల్లోపు ఉన్నవారు అర్హులు.
- పలు వర్సిటీల ప్రమాణాలకు అనుగుణంగా ఉపకారవేతనాలు లభించే అవకాశం.

### అర్హతలు ఇవే!

- ఇంజినీరింగ్‌లో కనీసం 60% మార్కులతో ఉత్తీర్ణత.
- ప్రవేశం లభించగానే రూ. 20 లక్షల ఉపకారవేతనం.
- ప్రయాణానికి ఎకానమిక్ క్లాస్ ట్రావెల్ టికెట్, వీసా రుసుం ప్రభుత్వమే భరింస్తుంది.
- ఒక కుటుంబం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం.



### అందుబాటులో ఉన్న దేశాలు

అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్

## 'ప్రైవేట్'.. రూట్ సపరేట్!




రాష్ట్రంల్లోని పలు ప్రైవేట్ జూనియర్ కాలేజీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. అనుమతి తీసుకుని ఒక కాలేజీ, మరో కాలేజీ బోర్డు పెట్టి క్లాసులు నడుపుతున్నాయి. కోచింగ్ సెంటర్ల పేరుతో అనుమతులు పొందుతున్నాయి. ఇంటర్‌బోర్డు అనుమతి కోసం హైడ్రా కమిషనర్ సంతకాన్ని ఫోర్జరీ చేయడం సంచలనం.

### ప్రధాన సమస్యలు

- అకాడమీల పేరిట నిబంధనల ఉల్లంఘన
- ఒక కాలేజీ పేరుతో మరో బోర్డు పెట్టి క్లాసులు
- కోచింగ్ సెంటర్ల పేరిట అనుమతులు
- ఇంటర్ కాలేజీల్లో అనధికార హాస్టళ్లు
- ఫేక్ ఫైర్ ఎన్‌ఓసీలు, ఫోర్జరీ సంతకాలు

### విద్యార్థి సంఘాల డిమాండ్

- ఫేక్ అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు
- మామూలు వ్యవహారాలపై ఉన్నతస్థాయి విచారణ
- విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే కాలేజీలపై కఠిన చర్యలు అవసరం

**నిబంధనలకు విరుద్ధంగా నడిచే ప్రతి కాలేజీపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.**

**అవగాహన కార్యక్రమాలు: విదేశాల్లో ఉత్తమ నైపుణ్యాలు సాధించి మంచి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందండి.**